# కేంద్రంపై పోరు

- నేటి నుంచి మూడ్రోజుల పాటు దేశవ్యాప్త ఆందోళనలు
- సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు
- అన్ని రాష్ట్రాల్లోని రాజ్‌భవన్ల ముందు నిరసనలు
- రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగ్రహం
- హామీల అమలులో బీజేపీ మోసంపై రైతన్నల కన్నెర్ర

నిరసనలో పాల్గొనడానికి ట్రాక్టర్లతో ఛండీగఢ్‌కు వెళ్తున్న పంజాబ్ రైతులు

*న్యూఢిల్లీ, నవంబర్ 25:* కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా మరోసారి ఉద్యమ శంఖారావం మోగింది. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 26 నుంచి 28 వరకు నిర్వహించ తలబెట్టిన దేశవ్యాప్త నిరసనలకు రైతులు, కార్మికులు సిద్ధమయ్యారు. అన్ని రాష్ట్రాల్లోని రాజ్‌భవన్ల వద్ద ఆందోళనలు నిర్వహించనున్నారు. ఇప్పటికే దాదాపు అన్ని రాష్ట్రాల్లో రైతు, కార్మిక సంఘాలు సన్నాహక కార్యక్రమాలు పూర్తి చేశాయి. పలు ప్రాంతాల్లో సభలు, జాతాలు నిర్వహించి మోదీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారం చేపట్టాయి. పంజాబ్‌లో వేలాది మంది రైతులు శనివారం ఉదయం ట్రాక్టర్ ట్రాలీలు, మినీ బస్సులు సహా 3 వేలకు పైగా వాహనాల్లో ఛండీగఢ్‌కు తరలివెళ్లారు. ఆదివారం ఉదయం ఐఐఎస్ఈఆర్ చౌక్ నుంచి రాజ్‌భవన్‌కు మార్చ్ చేపడుతామని రైతు నేతలు వెల్లడించారు. సాగు చట్టాలను రద్దు చేసి రెండేండ్లు అవుతున్నా.. ఆ సమయంలో ఇచ్చిన హామీలను మోదీ సర్కార్ ఇప్పటికీ అమలు చేయలేదని ఎస్కేఎం నేత దర్శన్‌పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతాం**

మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటం విరమణ సమయంలో పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)తో సహా ఇచ్చిన ఇతర హామీలను అమలు చేయడంలో మోదీ సర్కార్ నిర్లక్ష్యం వహిస్తున్నదని ఎస్కేఎం ఆగ్రహం వ్యక్తం చేసింది. 2020లో జరిగిన 'చలో ఢిల్లీ' ఆందోళనలను గుర్తుచేయడంతో పాటు మోదీ సర్కార్ వైఖరిని ఎండగట్టేందుకు ఆందోళనలు చేపడుతున్నట్టు పేర్కొన్నది. బీజేపీ పాలనలో దేశ రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నదని విమర్శించింది. రైతులు తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధరలను కూడా పొందలేకపోతున్నారని పేర్కొన్నది. నష్టాలు, అప్పుల కారణంగా పంట పెట్టుబడికి తెచ్చిన రుణాలను తిరిగి కట్టలేక అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. రాజ్యాంగ దినోత్సవం నాడు ప్రారంభమయ్యే ఆందోళనల్లో భాగంగా అన్ని రాష్ట్రాల్లోని రాజ్‌భవన్‌లు, ఇతర ప్రాంతాల్లో రైతులు, కార్మికులు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు రైతు సంఘాల నేతలు తెలిపారు.

**2020లో ఇదే రోజున ఢిల్లీలో..**

బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా 2020లో కూడా ఇదే నవంబర్ 26న ఢిల్లీ సరిహద్దుల్లో అన్నదాతల ఉద్యమం ప్రారంభమైంది. ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో దాదాపు 13 నెలల పాటు ఆందోళనలు కొనసాగాయి. ఉద్యమంలో దాదాపు 725 మంది అన్నదాతలు అమరులయ్యారు. ఉద్యమ తీవ్రత, ఒత్తిడికి తలొగ్గిన కేంద్రంలోని బీజేపీ సర్కార్.. నూతన సాగు చట్టాలను వెనక్కు తీసుకొంటున్నట్టు ప్రకటించింది. ఇదే సమయంలో కనీస మద్దతు ధరపై కమిటీ ఏర్పాటు చేస్తామని, రైతాంగం ఇతర డిమాండ్లను కూడా నెరవేరుస్తామని రైతులకు హామీ ఇచ్చింది. అయితే ఆ హామీలను నెరవేర్చకుండా మోదీ సర్కార్ మోసం చేసిందని, కాలయాపన చేస్తున్నదని రైతు సంఘాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నాయి.

### ముఖ్యమైన డిమాండ్లు ఇవీ..

- కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి. విత్తనాలు, ఎరువులపై రాయితీ పెంచాలి.
- రైతులకు రుణమాఫీ ప్రకటించాలి.
- ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి, అమర రైతుల కుటుంబాలకు పరిహారం అందించాలి.
- పెట్రో, ఇతర నిత్యావసరాల ధరలను నియంత్రించాలి. ఆహారం, ఔషధాలు, వ్యవసాయ పరికరాలు వంటి వాటిపై జీఎస్టీ తొలగించాలి.
- నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించాలి.
- విద్యుత్తు సవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలి. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను పెట్టొద్దు.
- ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. అటవీ చట్టానికి సవరణలను ఉపసంహరించాలి.
- ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలి. వేతనాన్ని రోజుకు రూ.600 చేయాలి.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే నట్టేట్ల మునుగుడే!

- అధికారం కోసం మాయ మాటలు
- రాజస్థాన్‌లో 500కే సిలిండర్ తుస్సే..
- ఒక్క నెల కూడా తమకు రాయితీ సిలిండర్ అందలేదంటున్న ప్రజలు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): 'ఎన్నికల ముందు అడ్డగోలు హామీలిచ్చుడు.. అధికారంలోకి వచ్చాక హ్యాండ్ ఇచ్చుడు'.. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపం అని ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఐదు గ్యారెంటీలు అని మాయమాటల చెప్పి కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ.. ఇచ్చిన హామీలు అమలుచేయకపోగా రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని మండిపడుతున్నారు. ఇక రాజస్థాన్‌లో అదే పరిస్థితి నెలకొన్నది. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వంటగ్యాస్ సిలిండర్‌ను రూ.500 కే ఇచ్చే పథకాన్ని సీఎం అశోక్ గెహ్లోట్ ఈ ఏడాది జూన్ 5న ప్రారంభించారు. అయితే పేరుకు స్కీమ్‌ను అయితే ప్రారంభించారు కానీ.. అది క్షేత్రస్థాయిలో అమలు కాలేదన్న విషయం తాజాగా జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే ప్రసారం చేసిన కథనంతో తేలిపోయింది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మీడియా సంస్థ ఇటీవల ఆయా రాష్ట్రాల్లోని గ్రామీణ మహిళలను ఇంటర్వ్యూ చేసింది. రాజస్థాన్‌లోని గ్రామీణ మహిళల ఇంటర్వ్యూలను ప్రసారం చేసింది. కాంగ్రెస్ సర్కార్ చెబుతున్న రూ.500కే గ్యాస్ సిలిండర్ తమకు ఇప్పటి వరకు సరఫరా కాలేదని మహిళలు చెప్పారు. రెండు నెలల క్రితం సిలిండర్‌ను రూ.1,200 పెట్టి కొన్నామని, ఇప్పుడు కూడా రూ.940కు తీసుకొంటున్నామని స్పష్టంగా పేర్కొన్నారు.

**ఎలాగైనా గెలవాలని మాయమాటలు..**

తెలంగాణలోనూ ఇదేవిధంగా ప్రజలను మోసగించేందుకు హస్తంపార్టీ కుట్ర పన్నుతున్నది. ఎలాగైనా గెలువాలని అమలు సాధ్యాసాధ్యాలపై ఆలోచనతో పనిలేకుండా ఎడాపెడా అలివికాని హామీలు గుప్పిస్తున్నది. తెలంగాణ ప్రజలను మభ్యపెట్టేందుకు 6 గ్యారెంటీలంటూ ఊదరగొడుతున్నది. ముఖ్యంగా మహిళలను మభ్యపెట్టడానికి రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామంటూ కాకమ్మ కథలు చెబుతున్నది. అయితే రాజస్థాన్‌లో ఆ పార్టీ మోసం బయటపడిన నేపథ్యంలో కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే తమను కూడా ఇదేవిధంగా నట్టేట్ల ముంచుతారని తెలంగాణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన విషయం తెలిసిందే. గత ఎన్నికలకు ముందు హామీ ఇవ్వకపోయినా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి చూపించిన సీఎం కేసీఆర్‌కు ప్రజా సంక్షేమంపై చిత్తశుద్ధి ఉన్నదని, ఎంత కష్టమైనా ఇచ్చిన మాటను అమలు చేస్తారనే విశ్వాసాన్ని తెలంగాణ ప్రజలు వెలిబుచ్చుతున్నారు.

## రాజస్థాన్‌లో 72 శాతం పోలింగ్

జైపూర్, నవంబర్ 25: రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో 72 శాతం పోలింగ్ నమోదైంది. అయితే 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌తో పోల్చితే ఈ సారి కాస్త తగ్గింది. అప్పట్లో 74.06 శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్రంలోని 199 అసెంబ్లీ నియోజకవర్గాలకు శనివారం ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. కొన్ని చోట్ల చెదురుమదురు ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ పోలింగ్ మాత్రం ప్రశాంతంగానే ముగిసింది. ఓట్ల లెక్కింపు వచ్చే నెల 3న చేపట్టనున్నారు. 199 అసెంబ్లీ నియోజవర్గాల్లో 1,862 మంది పోటీకి నిలబడ్డారు. కరణ్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మరణించడంతో పోలింగ్‌ను వాయిదా వేశారు.

## మరికొన్ని వారాలు సొరంగంలోనే!

న్యూఢిల్లీ, నవంబర్ 25: ఉత్తరాఖండ్ ఉత్తర కాశీ సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికుల వెలికితీతకు అడ్డంకులు మీద అడ్డంకులు ఏర్పడుతున్నాయి. రెండు మూడు రోజుల్లో బయటకు వస్తారని అందరూ అనుకుంటుండగా, వారు బయటపడటానికి మరిన్ని రోజులు లేదా వారాలు కూడా పట్టవచ్చునని అధికారులు శనివారం పేర్కొన్నారు. సొరంగం తవ్వడానికి తెచ్చిన ఆగర్ మిషన్ ఆగిపోవడంతో శుక్రవారం సాయంత్రం సహాయపని నిలిచిపోయింది. సమాంతరంగా తవ్వకాలు జరుపుతున్న అమెరికాకు చెందిన ఆగర్ మిషన్‌కు సొరంగంలోని ఒక ఇనుప పట్టీ అడ్డుపడి బ్లేడ్ దెబ్బతినడంతో పని ఆగిపోయింది. దీంతో ఇరుక్కుపోయిన బ్లేడ్‌ను కట్ చేయడానికి హైదరాబాద్ నుంచి ప్లాస్మా కట్టర్‌ను రప్పిస్తున్నారు. లక్ష్యానికి ఇంకా 10-12 మీటర్ల దూరంలో డ్రిల్లింగ్ నిలిచిపోయింది. ఇప్పుడు అధికారులు రెండు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించారు. 10-12 మీటర్ల దూరాన్ని మాన్యువల్‌గా డ్రిల్లింగ్ చేయడం, లేదా కొండపై నుంచి నిలువుగా 86 మీటర్లు డ్రిల్లింగ్ చేయడం. ఇది పూర్తవ్వడానికి కొన్ని వారాల పాటు పట్టవచ్చునని ఎన్‌డీఎంఏ మెంబర్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ హస్నాయన్ తెలిపారు.

### బర్త్‌డేకి దుబాయ్ తీసుకెళ్లలేదని..

## భర్తను కొట్టి చంపిన భార్య

ముంబై, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్రలో దారుణం చోటుచేసుకొంది. తన పుట్టినరోజుకి దుబాయ్ తీసుకెళ్లలేదనే కోపంతో ఓ మహిళ భర్తను కొట్టి చంపింది. ఈ దారుణ ఘటన పుణెలో చోటు చేసుకొంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పుణెకు చెందిన నిఖిల్ ఖన్నా వ్యాపారవేత్త. ఆరేళ్ల క్రితం రేణుక అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్య పుట్టినరోజు సందర్భంగా భర్త నుంచి విలువైన బహుమతులు ఆశించింది. బర్త్‌డే వేడుకల కోసం దుబాయ్ తీసుకువెళ్లాలని పట్టుబట్టింది. అందుకు నిఖిల్ నిరాకరించాడు. అంతేకాకుండా, బంధువుల బర్త్‌డే పార్టీల కోసం ఢిల్లీకి వెళ్లేందుకు కూడా అతను ఆసక్తి చూపలేదు. దీంతో దంపతుల మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. వివాదం కాస్త పెరగడంతో భర్తపై దాడికి దిగింది. అతడి ముఖంపై పిడి గుద్దులు కురిపించింది. రక్తపు మడుగులో పడి ఉన్న బాధితుడిని దవాఖానకి తరలించగా.. అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు.

### మొయిత్రాపై సీబీఐ దర్యాప్తు

న్యూఢిల్లీ: టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా మరింత చిక్కుల్లో పడనున్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నలడగడానికి నగదు తీసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమెపై సీబీఐ ప్రాథమిక దర్యాప్తును ప్రారంభించింది. ఇప్పటివరకు ఆమెపై ఉన్న ఆరోపణలకు సంబంధించి లభించిన వివరాల ఆధారంగా ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయవచ్చునా అన్న అంశాన్ని ఈ దర్యాప్తును బట్టి నిర్ణయిస్తారు. మొయిత్రాను పార్లమెంట్ నుంచి బహిష్కరించాలని ఇప్పటికే ఎథిక్స్ కమిటీ సిఫార్సు చేసింది.

### కేరళ వర్సిటీలో తొక్కిసలాట నలుగురు విద్యార్థుల మృతి

కొచ్చి, నవంబర్ 25: కేరళలోని ఒక యూనివర్సిటీ వార్షిక వేడుకలో జరిగిన తొక్కిసలాటలో నలుగురు విద్యార్థులు మృతిచెందారు. కొచ్చిన్ యూనివర్సిటీలో శనివారం జరిగిన వార్షిక వేడుకలో ప్రముఖ గాయని నిఖితాగాంధీ పాటల కచేరిని ఏర్పాటు చేశారు. దీనికి టికెట్లు పెట్టడంతో టికెట్లు తీసుకున్న వారు లోపల, పలువురు ఆడిటోరియం బయట ఉన్నారు. విద్యార్థులంతా ఉత్సాహంగా ఉన్న సమయంలో హఠాత్తుగా వర్షం పడటంతో ప్రేక్షకులు షెల్టరున్న స్టేజీ వైపు తోసుకుని వెళ్లడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, 60 మందికిపైగా గాయపడ్డారు.

### 2న అఖిలపక్ష భేటీ

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలను పురస్కరించుకుని కేంద్రం డిసెంబర్ 2న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనుంది. శీతాకాల సమావేశాలు డిసెంబర్ 4న ప్రారంభమై 22న ముగుస్తాయి. సాధారణంగా సమావేశాల ప్రారంభానికి ముందు రోజు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించడం రివాజు. అయితే డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఉండటంతో రెండు రోజుల ముందుగా సమావేశం నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

### బీఆర్ఎస్‌తోనే మాదిగలకు భవిష్యత్తు

టీఎస్ ఎమ్మార్పీఎస్ నేత వంగపల్లి

వేల్పూర్, నవంబర్ 25: బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ ఉంటుందని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో శనివారం ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మణిపూర్‌లో ఆర్ఎస్ఎస్ గూండాలతో ఎస్టీ కోయబిడ్డలను ఊచకోత కోసిన విషయం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మరువకూడదని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీలను చిన్నచూపు చూస్తూ వర్గీకరణను అడ్డుకుంటున్న బద్ధ శత్రువులని ఆరోపించారు. పదేండ్లుగా కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, దళితబంధు, రైతుబంధు, ఆసరా పెన్షన్ లాంటి అనేక పథకాలను ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్టు తెలిపారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

ఏఐసీబీ ఉపాధ్యక్షుడు చొక్కారావు

కేతేపల్లి, నవంబర్ 25: ఎన్నికల్లో ప్రజలంతా ఆలోచించి మూడోసారి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని అంధుల అఖిల భారత సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు (ఏఐసీబీ), డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం చీకటిగూడెంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 50 ఏండ్లపాటు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేని కాంగ్రెస్ నాయకులు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరడం సరికాదని చొక్కారావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటువేస్తే.. 'మన కంటిని మనమే పొడుచుకోవడమే'నని తెలిపారు. కుర్చీల కోసం పోరాటం తప్పితే వారికి ప్రజా సంక్షేమంపై ధ్యాస ఉండదని అన్నారు. ఓట్ల సమయంలో మాత్రమే కనిపించే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులకు పెన్షన్ పెంచి ఆదుకున్న మహనీయుడు సీఎం కేసీఆర్ అని చొక్కారావు కొనియాడారు.

## అమిత్‌షా.. జుమ్లా బాద్‌షా

- ప్రభుత్వరంగ సంస్థలను అమ్మెటోళ్లు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తమంటే నమ్మొచ్చా?
- 10 లక్షల ఉద్యోగ ఖాళీలను మోదీ ఎందుకు భర్తీ చేయలే?
- కోరుట్ల బీఆర్ఎస్ రోడ్‌షోలో ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత ఫైర్

కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాజశేఖర్‌కు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): కేంద్ర హోంమంత్రి అమిత్‌షా జుమ్లా మాటలతో.. అబద్ధాలకు బాద్‌షాగా మారారని, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా శనివారం ఆమె కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వారం రోజుల క్రితం కోరుట్ల వచ్చిన అమిత్‌షా షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ఝూట మాటలు చెప్పారని ఆరోపించారు. ఎయిర్‌ఇండియా వంటి భారీ ప్రభుత్వరంగ సంస్థలను మూసేసిన బీజేపీ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తుందంటే నమ్మొచ్చా? అని ప్రశ్నించారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని ముంచిందే బీజేపీ మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు అని, కోర్టుల్లో కేసులు వేసి అనేక ఇబ్బందులు పెట్టారని తెలిపారు. ప్రధాని మోదీ, అమిత్‌షా, కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ వంటివారు ఇక్కడికి వచ్చి కుటుంబపాలన గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'వారందరికీ ఒక్కటే సమాధానం మాది నలుగురితో కూడిన కుటుంబం కాదు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలతో కూడిన కుటుంబం' అని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కారణంగా హైదరాబాద్ వచ్చిన బహుళజాతి సంస్థలల్లో 30 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని, పరోక్షంగా వేల మందికి ఉపాధి లభిస్తున్నదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షల ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు.

**బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కౌన్సిలర్లు**

కోరుట్ల బీజేపీ అభ్యర్థి అర్వింద్ వైఖరి నచ్చక ఆ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ సునీత, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి మురళి, ఆయన భార్య కౌన్సిలర్ అలేఖ్య, పెద్ద సంఖ్యలో కవిత సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావొద్దు

బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి

జేడీఎస్ రాయిచూర్ జిల్లా అధ్యక్షుడు విరూపాక్ష

గద్వాల రూరల్, నవంబర్ 25: 'కాంగ్రెస్ చెప్పేదొకటి.. చేసేదొకటి.. ఎన్నికల వేళ ఇచ్చే హామీలు అమలు కావు. ఆ పార్టీ నేతలు చెప్పే మాటలు నమ్మి ఓట్లేస్తే ఆగం కావడం ఖాయం' అని జేడీఎస్ రాయిచూర్ జిల్లా అధ్యక్షుడు విరూపాక్ష హెచ్చరించారు. శనివారం ఆయన జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జీవీకే ఫంక్షన్‌హాల్‌లో మీడియాతో మాట్లాడారు. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి అధికారం కట్టబెడితే ఆరు నెలలకే ఖజానా ఖాళీ అయిందని విమర్శించారు. కన్నడ ప్రభుత్వం ఇచ్చిన 5 గ్యారెంటీలు అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. సిద్ధరామయ్య సర్కారు దివాలా తీసి హామీలను బుట్టదాఖలు చేసిందని అన్నారు. ఇప్పటికీ ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలవుతున్న పరిస్థితులు కనిపించడం లేదని తెలిపారు. సాగు కోసం నాణ్యమైన కరెంట్ ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రైతులను నిండా ముంచిందని మండిపడ్డారు. సరిపడా విద్యుత్తు సరఫరా లేక ఉన్న కరెంట్ కూడా పదేపదే కోతలతో వస్తుండటంతో కర్షకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇస్తూ అన్ని విధాలుగా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో వ్యవసాయాన్ని పండుగలా మార్చిన విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. తెలుగు ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కే పట్టంకట్టాలని పిలుపునిచ్చారు.

ఖమ్మంలో ఓ మహిళను ఓటు అభ్యర్థిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

## కాంగ్రెస్‌తోనే తెలంగాణ వెనుకబాటు

- బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం
- ఖమ్మం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

ఖమ్మం, నవంబర్ 25: తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీయే కారణమని రవాణా శాఖ మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ విమర్శించారు. వారు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లలో పేదలకు ఇచ్చింది తక్కువని, ఆ పార్టీ నేతలు బుక్కింది ఎక్కువని దుయ్యబట్టారు. శనివారం ఆయన ఖమ్మం నగరంలో పర్యటించారు. ఖమ్మం భూమి పుత్రుడినైన తనను గెలిపిస్తే ఇక్కడి ప్రజల మధ్యే ఉంటానని, వారి కష్టసుఖాల్లో తోడునీడగా నిలుస్తానని హామీ ఇచ్చారు. బయటి వ్యక్తులను ఆదరిస్తే వారు గెలిచినా, ఓడినా మళ్లీ ఇక్కడ కన్పించరని తెలిపారు. తాను మంత్రిగా ఉన్న ఈ ఐదేండ్లలో ఖమ్మంలో 2,500 డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి పేదలకు అందించినట్టు చెప్పారు. తనను మరోసారి గెలిపిస్తే 10 వేల మంది పేదలకు ప్రభుత్వ స్థలాలు పంపిణీ చేసి గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉండి తనను అధిక మెజార్టీతో గెలిపిస్తే హైదరాబాద్ తర్వాత అంతలా అభివృద్ధి చెందిన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

## గల్ఫ్ కార్మికులను మోసం చేసింది బీజేపీనే

- ప్రతిపక్ష నేతల మాటలు నమ్మొద్దు
- ఎన్నారై బీఆర్ఎస్ నేతల వెల్లడి

కోరుట్ల, నవంబర్ 25: ఉపాధి కోసం గల్ఫ్ బాటపట్టిన కార్మికులను బీజేపీ మోసం చేసిందని బీఆర్ఎస్ ఎన్నారై బెహరాన్ శాఖ అధ్యక్షుడు రాధారపు సతీశ్‌కుమార్ ఆరోపించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఆయన ఎన్నారై బీఆర్ఎస్ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని ప్రస్తుత బీజేపీ సర్కార్, అంతకుముందు పాలించిన కాంగ్రెస్ గల్ఫ్ కార్మికుల సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎన్నో సందర్భాల్లో కేంద్రంలోని బీజేపీ మంత్రులను కలిసి కనీస వేతనాల కల్పనకు కృషి చేయాలని, ఫిలిప్పీన్స్ దేశం తరహాలో గల్ఫ్‌లో చట్టాలు తీసుకువచ్చేందుకు ఆయా దేశాలపై ఒత్తిడి చేయాలని విన్నవించినా పెడచెవిన పెట్టారని ఆరోపించారు. బీజేపీ అభివృద్ధి పనులు చేయడం చేతగాక కోరుట్ల బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ గల్ఫ్ కార్మిక కుటుంబాలపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్యప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకొంటున్నారని దుయ్యబట్టారు. గల్ఫ్ కుటుంబాలు బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

- టికెట్లు అమ్ముకున్నందుకే బండిని పీకేశారు

కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ పెద్ద దొంగ అని, రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో టికెట్లు అమ్ముకోవడంతోనే ఆయన్ను ఆ పదవి నుంచి తొలగించారని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం ఆయన కొత్తపల్లి మండలం బావుపేటలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ.. భూకబ్జాలకు పాల్పడి 32 కేసులున్న వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని, ఆయనకు ఓటేస్తే ప్రజల భూములకు రక్షణ ఉండదని హెచ్చరించారు. – కొత్తపల్లి

- అభివృద్ధికి పట్టం కట్టాలి

శనివారం ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మహబూబ్‌నగర్‌లో రోడ్‌